జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
భద్రాద్రి కొత్తగూడెం
సోమవారం | 25 | నవంబర్ | 2024 | పేజీలు : 6

# కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరాలి

## జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



పాల్వంచ, నవంబర్ 24 (ప్రజాజ్యోతి ):

విద్యార్థులు చిన్నప్పటి నుంచే మంచి ఆలోచనలతో కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని, తద్వారా తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చేందుకు ప్రత్యేక కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. ఆదివారం పాల్వంచలోని

మిగతా 2 లో...



# మున్నూరు కాపులు... అన్ని రంగాల్లో రాణించాలి

## రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర



ఇల్లందు, నవంబర్ 24, ప్రజాజ్యోతి:

మున్నూరు కాపు కులస్తులు అన్ని రంగాల్లో రాణించాలని మున్నూరు కాపు సంఘ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర కోరారు. ఆదివారం ఇల్లందు మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో కార్తీక మాస వనసమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత రాజకీయ పరిస్థితులలో మున్నూరు కాపులు కీలక పాత్ర వహించాలన్నారు. గత ప్రభుత్వంలో మున్నూరు కాపు కులస్తులకు సరైన ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని, ప్రస్తుత ప్రభుత్వంలో ఎలాంటి గుర్తింపు లేదని పేర్కొన్నారు. రాష్ట్రంలో 54 బీసీలలో 22 శాతం మున్నూరు కాపులే ఉన్నారని, కానీ రాజకీయంగా ఎలాంటి పదవులు అనుభవించడం లేదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుల గణన సర్వేలో మున్నూరు కాపు కులమని, 098 కోడ్ రాపించాలని సూచించారు. రానున్న రోజుల్లో మహిళలకు మరింత రాజకీయ ప్రాధాన్యత పెరిగే అవకాశం ఉందని, మున్నూరు కాపు మహిళలు అగ్ర భాగాన ఉండాలని ఆకాంక్షించారు. త్వరలో మహిళా రిజర్వేషన్ బిల్ అమలు

మిగతా 2 లో...



# కాంగ్రెస్ ప్రభుత్వం అంటే... ప్రజల ప్రభుత్వం

- ఇచ్చిన మాటకు కట్టుబడి రైతు బోనసిస్తున్న కాంగ్రెస్
- రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి....
- భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు

చర్ల, నవంబర్ 24, (ప్రజాజ్యోతి ):

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావు ప్రారంభించారు. అనంతరం పిఎసిఎస్ అధ్యక్షులు పరుచూరి రవికుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలన రైతుల పాలిట వరములా మారనుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకొని ఈ సీజన్ నుంచే ధాన్యం రైతులకు కనీస మద్దతు

మిగతా 2 లో...

# మారుమూల ప్రాంత గిరిజన కోసం స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలి : ఎస్పీ రోహిత్ రాజ్

మారుమూల ప్రాంతాలను పర్యటించి ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎస్పీ రోహిత్ రాజ్



అశ్వాపురం, నవంబర్ 24, ప్రజాజ్యోతి

అశ్వాపురం మండలం మారుమూల గిరిజన ప్రాంతమైన వేములూరులో పోలీసుల ఆధ్వర్యంలో రోటరీ క్లబ్ భద్రాచలం వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆదివారం నాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని విభాగాలలో నిపుణులైన వైద్యుల బృందం సహాయంతో వివిధ రకాల అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి ఉచితంగా

మిగతా 2 లో...



# మరింత ఐక్యమత్యంతో ముందుకు సాగుదాం..

ఘనంగా మున్నూరు కాపు వన సమారాధన

ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే జారె

అశ్వారావు పేట, నవంబర్ 24, ప్రజాజ్యోతి:

మున్నూరు కాపు సోదరులందరం ఐక్యమత్యంతో ముందుకు సాగుతూ ఇతరులకు ఆదర్శంగా నిలిచేలా కృషి చేయాలని మునురు కాపు సంఘం పెద్దలు పిలుపునిచ్చారు. ఆదివారం నియోజకవర్గ కేంద్రంలోని ఉట్లపల్లి రోడ్డులో జరిగిన మున్నూరుకాపు వనభోజనాల కార్యక్రమం ఆద్యంతం ఉల్లాసపరితంగా సాగింది. మండలంలోని

మిగతా 2 లో...

# నష్టపోయిన ఆటో కార్మికులను ఆదుకునే బాధ్యత ప్రభుత్వానిదే

## సంక్షేమ బోర్డుకు రవాణారంగ కార్మికులు ఉద్యమించాలి

## కార్మికవరానికి ఏఐటీయూసీనే అండ



కొత్తగూడెం / 24నవంబర్ (ప్రజా జ్యోతి ):

ప్రస్తుతరాష్ట్రప్రభుత్వంప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకంతో ఉపాధి కోల్పోయి నష్టపోయిన ఆటో కార్మికులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని,అందుకుతగినచర్యలుచేపట్టడంద్వారాకార్మికులకుభరోసాకల్పించాలని ఏఐటీయూసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గౌరవ అధ్యక్షులు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. ఆదివారం ఏఐటీయూసీ జిల్లా కార్యాలయం 'శేషగిరిభవన్'లో జరిగిన ఆటో వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) తృతీయ మహాసభకు అయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. మాట్లాడు తూ మహాలక్ష్మి పథకాన్ని స్వాగతిస్తున్నామని, ఈ పథకంతో ఆటో, క్యాబ్ ఇతర ప్రజా రవాణాపై ఆధారపడి స్వయం ఉపాధి పొందుతున్న కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని, కు టుంబాలను పోషించుకోలేక, ఫైనాన్స్ వాయిదాలు చెల్లించలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నసంఘటనలుచోటుచేసుకుంటున్నాయని అన్నారు. ఆటో కార్మికుల భృతి, జీవిత భీమా, పెన్షన్, చెలనాల నుంచి మినహాయింపు,మోటార్ వాహన చట్టం రద్దు, పన్నులు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు వంటి సౌకర్యాలతో కార్మికులను ఆదుకోవాలని కోరారు. సంక్షేమ బోర్డు ఏర్పాటు కోసం రవాణారంగంలో పనిచేస్తున్న కార్మికులు కేంద్రంపైపోరాడిసాధించుకోవాలనిపిలుపునిచ్చారు. అనాదిగా రవాణారంగా కార్మికులకు ఏఐటీయూసీనే అండగా ఉందని, ఐదు దశాబ్దాలకు పైగా కార్మికులకు ఏఐటీయూసీ యెనలేని సేవలందించిందనిఅన్నారు.ఈమహాసభలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శుకంచర్లజమలయ్య, నరాటిప్రసాద్,సిపిఐనాయకులుసలిగంటి శ్రీనివాస్, వి మల్లికార్జున్, నేరెళ్ల రమేష్,ఆటోయూనియన్నాయకులు మర్రి కృష్ణ, అనిల్, హమీద్, బడుగు భాస్కర్, అబ్బులు, సత్యనారాయణ, కృష్ణ,పాషా తదితరులు పాల్గొన్నారు.

# మరింత ఐక్యమత్యంతో ముందుకు సాగుదాం

(మొదటి పేజీ తరువాయి... )

మూడు కాపు సోదరులు సుమారు రెండువేల మంది ఈ వన సమారాధన కార్యక్రమానికి హాజరై ఐక్యత చాటారు. ఏర్పాట్లను మున్నూరు కాపు సంఘం నాయకులు యు ఎస్ ప్రకాశరావు, తాడేపల్లి రవి, చిన్నంశెట్టి సత్యనారాయణ, పాశం రామారావు, కురిసెట్టి నాగబాబు నాయుడు, మద్దాల నాగేశ్వరరావు, మసాబత్తుల రాము,తిరుమలశెట్టి అప్పారావు,పలువురు మున్నూరు కాపు యువకులు పాల్గొన్నారు.

**అండగా ఉంటా.. ఎమ్మెల్యే జారే ఆదినారాయణ...**

మున్నూరు కాపులు ఐక్యతగా వన సమారాధన కార్యక్రమాలు నిర్వహించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని మీకు ఏ అవసరం వచ్చినా అండగా ఉంటానని అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ అన్నారు. కాపు, మున్నూరుకాపులలో ఎంతోమంది చరిత్రలో తమ పేర్లు లికించుకున్నారని రాజకీయంగా ఆర్థికంగా వచ్చినప్రతి అవకాశాన్ని ఉపయోగించుకుంటూ నిలబడేందుకు కృషి చేయాలన్నారు. సమస్య ఏదైనా తనను సంప్రదిస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జూపల్లి రమేష్, జూపల్లిప్రమోద్ ,కర్నాటి శ్రీనివాసరావు, మిండా హరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# మారుమూల ప్రాంత గిరి'జన కోసం స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలి: ఎస్పీ రోహిత్ రాజ్

(మొదటి పేజీ తరువాయి... )

వైద్య చికిత్సలు నిర్వహించి మందులు పంపిణీ జరుగుతుందని అన్నారు. అనంతరం జిల్లాలోని ఏజెన్సీ ప్రాంత ప్రజల అభివృద్ధి,సంక్షేమం కొరకు ఎల్లప్పుడూ కృషి చేయడమే జిల్లా పోలీసుల ప్రధాన లక్ష్యమన్నారు. స్వచ్ఛంద సంస్థలు మారుమూల ప్రాంత ప్రజలకు సేవలు అందించడానికి తరలి రావాలని కోరారు. అనంతరం మెగా వైద్య శిబిరంలో సేవలందించిన వైద్యులను ఎస్పీ సన్మానించారు.ఈ సందర్భంగా ఎస్పీ రోహిత్ రాజ్ మాట్లాడుతూ అభివృద్ధిని నిరోధకులుగా మారిన నిషేధిత మావోయిస్టులకు సహకరించవద్దని, మావోయిస్టుల గురించి ఏదైనా సమాచారం తెలిసిన లేదా ఎవరైనా కొత్త వ్యక్తులు గ్రామంలోకి ప్రవేశించిన పోలీసు వారికి తెలియజేయాలని కోరారు. ఏజెన్సీ ప్రాంతంలో నివసించే యువతీ యువకులు బాగా చదువుకొని ఉన్నతస్థాయికి చేరుకొని తల్లిదండ్రుల ఆశలను విజయవంతం చేయాలని ఉన్న ఊరికి పేరు తేవాలని సూచించారు. కార్యక్రమంలో మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి,సిఐ అశోక్ రెడ్డి, ఎస్సైలు తిరుపతిరావు రవుఫ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరాలి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

(మొదటి పేజీ తరువాయి... )

ఎస్సీ బాలికల వసతి గృహాన్ని ఆయన తనిఖీ చేసి విద్యార్థినులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వసతి గృహ ఉపాధ్యాయులు,సిబ్బందికి తగు సూచనలు చేశారు. విద్యార్థినులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని, ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. విద్యార్థులకు వేడి నీరును అందించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. వసతి గృహంలో బాలికలకు అందిస్తున్న సౌకర్యాలపై కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ వెల్ఫేర్ జిల్లా అధికారిని దాసరి అనసూయ, ఏఎస్సి డబ్ల్యూ ఓ హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం అంటే ప్రజల ప్రభుత్వం



(మొదటి పేజీ తరువాయి... )

ధరతో పాటు సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ చెల్లిస్తుందని తెలిపారు.రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వంకృషి చేస్తుందని, రైతులు పండించిన ప్రతీ గింజను కొనుగోలు చేస్తుందని వెల్లడించారు.రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకు వచ్చే సమయంలో నాణ్యత పాటిస్తే కనీస మద్దతు ధర వస్తుందని అన్నారు.రాష్ట్రంలో సన్న రకం వరి ధాన్యం సాగును ప్రోత్సహించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం 500 రూపాయల బోనస్ ఇస్తుందని, రైతులకు పంటల బీమా పథకం వర్తింప చేయడానికి ఈ సంవత్సరం నుండి ఫసల్ బీమా యోజన పథకంలో చేరాలని ప్రభుత్వం నిర్ణయించిందని, వ్యవసాయ రైతు సంక్షేమం కోసం రైతు సంక్షేమ కమిషన్ ఏర్పాటుకు సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారని అన్నారు.ప్రభుత్వం ధాన్యం రైతుల కోసం ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని సన్న రకం వడ్లకు క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ తో పాటు 2320 రూపాయలు పొందాలని,దొడ్డు వడ్లకు క్వింటాల్ కు 2320పొందాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈవో ఎస్ డి జిలానీ, ఏఈవోలు కీర్తి, అఫ్రిద్, రెవిన్యూ ఇన్ ఇన్ స్పెక్టర్ సత్యనారాయణ, సొసైటీ డైరెక్టర్లు ముమ్మనేని అరవింద్,దుబ్బాసత్యం,సుందరి పెద్దిరాజు,రైతు క్లబ్ చైర్మన్ కొత్తపల్లి రామాంజనేయులు,మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఆవుల విజయభాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు చీమకుర్తి వీరభద్రం,కొసరాజు రాజా,పోలిన లంకరాజు,కాపుల నాగరాజు,తడికల లాలయ్య,కారంపూడి సాల్మన్, ఇందుల బుచ్చిబాబు,ఇర్పా వసంత్,ఆలం ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపులు అన్ని రంగాల్లో రాణించాలి

(మొదటి పేజీ తరువాయి... )





అవుతుందని, రాష్టంలో అసెంబ్లీ స్థానాలు పెరిగే అవకాశం ఉన్నందున మహిళలకు అన్ని రకాల పదవులు వస్తాయని పేర్కొన్నారు.
మున్నూరు కాపు కులస్తులకు ఎలాంటి అవసరం ఉన్న ఎల్లవేళలా తన సహకారం ఉంటుందని స్పష్టం చేశారు. మున్నూరు కాపు భవనం కోసం 1 ఎకరం స్థలాన్ని ఇచ్చేందుకు ముందుకు వచ్చిన మున్నూరు కాపు పట్టణ అధ్యక్షుడు పింగళి నరేష్‌ను అభినందించారు. మున్నూరు కాపు భవనం కోసం తన యంపి నిధుల నుంచి రూ. 10 లక్షలు కేటాయిస్తానని తెలిపారు. అనంతరం రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్రను గజమాలతో ఘనంగా సన్మానించారు. చిన్నారులు, మహిళలు, యువతుల సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆకుల గాంధీ, ఖమ్మం మాజీ కార్పొరేటర్ శీలంశెట్టి వీరభద్రం, మున్నూరు కాపు సంఘ గౌరవ అధ్యక్షుడు దిండిగల రాజేందర్, పట్టణ అధ్యక్షుడు పింగళి నరేష్, కోశాధికారి ఆకుల చందర్ రావు, మున్నూరు కాపు కులస్తులు పాల్గొన్నారు.

# భద్రాచలంలో రోడ్డు ప్రమాదం



భద్రాచలం టౌన్, నవంబర్ 24 ( ప్రజా జ్యోతి )

ఆదివారం భద్రాచలం బ్రిడ్జి మీద ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఇద్దరు వ్యక్తులు వేగంగా వెళుతున్న క్రమంలో వాహనం అదుపుతప్పి పడిపోయారు అని సమాచారం .వాహనం మీద ఉన్న ఇద్దరు వ్యక్తులలో ఒక యువకుడు మరణించగా మరో యువకుడికి తీవ్ర గాయాలు కావడంతో మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ఆసుపత్రికి తరలించినట్లు తెలుస్తుంది. పూర్తి సమాచారం తెలియవలసింది.

# జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలనీ సిఎంను కోరిన ఎమ్మెల్యే

## సిఎం రేవంత్ రెడ్డికి వినతిపత్రం అందించిన కూనంనేని



కొత్తగూడెం /24 నవంబర్ (ప్రజా జ్యోతి ):

జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలతోపాటు ఇందిరమ్మ గృహాలు మంజూరు చేయాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఫోర్త్ ఎస్టేటుగా, ప్రభుత్వానికి, ప్రజలకు వారిదిగా పనిచేస్తూ చాలీచాలని వేతనాలతో జీవనం సాగిస్తున్న జర్నలిస్టులకు నిలువనీడలేని పరిస్థితులు నెలకొన్నాయని, వీరికి గూడు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. సాధ్యమైనంత త్వరలో ఇండ్ల స్థలాలు కేటాయించాలని ముఖ్యమంత్రిని కోరినట్లు తెలిపారు. తన విజ్ఞప్తిపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని, త్వరలో చర్యలు చేపడతామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# నేడు కొత్తగూడెంకు రాష్ట్ర మంత్రి తుమ్మల

## కూనంనేనితో కలిసి రూ. 1.50కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

కొత్తగూడెం / 24నవంబర్ (ప్రజాజ్యోతి ):

రాష్ట్రవ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం కొత్తగూడెంలో పర్యటించనున్నారు. స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుతో కలిసి చుంచుపల్లి మండలం నంద తాండ నుంచి హౌసింగ్ బోర్డు కాలనీ, రాందాస్ తండా, బంజారా కాలనీ మీదుగా వికలాంగుల కాలనీవరకు రూ.1.50కోట్లతో నిర్మించనున్న బిటి రోడ్డు పనులకు ఉదయం శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం రూ. 4కోట్లతో నిర్మించిన నూతన జిల్లా గ్రంథాలయాన్ని వారి ప్రారంభించనున్నారు. అనంతరం పలు ప్రైవేటీ కార్యక్రమాల్లో వారు పాల్గొననున్నారు.

# క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్న సింగరేణి సంస్థ

**ఇల్లందు, నవంబర్ 24, ప్రజాజ్యోతి:**




సింగరేణి సంస్థలో క్రీడలు, క్రీడాకారులకు యాజమాన్యం అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఇల్లందు ఏరియా జియం జాన్ ఆనంద్ అన్నారు. 2024-25 వార్షిక సంవత్సరంలో వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ వార్షికోత్సవాన్నిస్థానికవైసిఓక్లబ్ లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ 24ఏరియాలోనిరన్స్ అండ్ గోల్స్ స్టేడియంలో క్రీడాకారులకు అన్ని ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దారుడ్యానికి ఎంతగానో దోహద పడుతాయని పేర్కొన్నారు. ప్రస్తుత కాలానికి అనుగుణంగా ప్రతి ఉద్యోగితనకు వెసులుబాటు ఉన్నసమయంలో ఖచ్చితంగా రోజుకు 30 నిమిషాల పాటు వ్యాయామం చేయాలని, అదేవిధంగా సంక్షేమంలో భాగంగా స్థానిక 24 ఏరియా, జెకె కాలనీ గ్రౌండ్ లలో వాకింగ్ ట్రాక్ లు, సెంట్రల్ లైటింగ్, ఓపెన్ జిమ్ లు, పార్కు లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఇటు ఉత్పత్తితో పాటు ఉద్యోగుల సంక్షేమంలో సింగరేణి సంస్థ ఎప్పుడూ ముందంజలో ఉంటుందని, కార్మికుల సంక్షేమంలో కీలకపాత్ర పోషిస్తుందని స్పష్టం చేశారు. అలాగే సింగరేణి సంస్థ మహిళా ఉద్యోగులకు కూడా క్రీడలలో అధిక ప్రాధాన్యత ఇస్తుందని, వారు విధులలోనే కాకుండా క్రీడలలో ప్రతిభ చాటారని ఆకాంక్షించారు. అనంతరం వివిధ క్రీడల్లో గెలుపొందిన ఉద్యోగులకు బహుమతులను అందజేశారు. అనంతరం ఈనెలలో పదవి విరమణ చేయనున్నఏరియాజియంను క్రీడాకారులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూజియం బొల్లం వెంకటేశ్వర్లు, అధికారుల సంఘం అధ్యక్షుడు శివ ప్రసాద్, డిజియం (పర్సనల్) జీవి. మోహన్ రావు, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ కె. సాయి స్వరూప్, గుర్తింపు సంఘ బ్రాంచ్ సెక్రటరీ నజీర్ అహ్మద్ప్రాతినిధ్య సంఘ ఉపాధ్యక్షుడు జె. వెంకటేశ్వర్లు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# భద్రాద్రి రామయ్య భక్తులకు పూజల రూపంలో మరింత చేరువ

## టికెట్ ధర రూ. 100 నుంచి రూ. 5 వేలు

**భద్రాచలం టౌన్, నవంబర్ 24, (ప్రజాజ్యోతి )**



భద్రాద్రి రామయ్య భక్తులకు పూజల రూపంలో చేరువ కానున్నాడు. ఆ దశరథ తనయుడిని సేవించుకునేందుకు అనేక పూజలు అందుబా టులోకి ఉన్నాయి. ఎంతో భక్తి ప్రదాయకమైన వేదాశీర్వచనం, తులాభార సేవలను నిర్వహించాలని సీతారామచంద్ర స్వామి దేవస్థానం నిర్ణయించి ఆచరణలోకి తెచ్చింది

**స్వామి వారి పూజల వివరాలు**

**వేద ఆశీర్వచనం:** దర్శనం అనంతరం బేడా మండపంలో దంపతులు లేదా ఒకరికి ఈ సేవ చేస్తారు. టికెట్ ధర రూ.500, ఉదయం 9.30, 10, 11 గంటలకు స్లాట్స్ కేటాయించారు. ఈ సేవ చేయించుకున్న భక్తులకు ఆశీర్వచనంతో పాటు కందువా, జాకెట్ పీసు ,రెండు చిన్న లడ్డూలు దేవస్థానం అర్చకులు ఇస్తారు.

**తులసిమాల అలంకరణ:** ప్రతి శనివారం మాత్రమే ఈ సేవ ఉంటుంది. దంపతులు లేదా ఒకరు ఉదయం 7 గంటలకు చేయించుకోవచ్చు. రూ. 1000 టికెట్ ధర. సేవ చేయించుకునే వారి శిరస్సుపై తులసిమాలలు ఉంచి ఆలయ ప్రదక్షిణ చేయించి అంతరాలయంలో మూలవరులకు వారి సమక్షంలో ఆ తులసి మాలలతో అలంకరణ చేస్తారు. ఈ సందర్భంగా సేవ చేయించుకునేవారికి, శేష వస్త్రాలతో పాటు స్వామి వారి ప్రసాదం రామకోటి పుస్తకం అందిస్తారు.

**ఉదయాస్తమాన సేవ:** ఒక రోజులో ఆలయంలో జరిగే అన్ని సేవల్లో ప్రత్యక్షంగా, పరోక్షంగా దంపతులకు ఈ సేవ కింద అనుమతి ఇస్తారు. టికెట్ ధర రూ.5 వేలు. సుప్రభాతం, అభిషేకం, అంతరాలయ అర్చన, శ్రీలక్ష్మీతాయారు అమ్మవారి అర్చన, ఆంజనేయస్వామివారి అర్చన, నిత్య కల్యాణం, వేదాశీర్వచనంలో సచిత్ర రామాయణ పుస్తకం, ముత్యాల తలంబ్రాలు, అన్నదానం, దర్బారు సేవ, పవళింపు (ఏకాంత సేవ) ఇలా 11 రకాల సేవల్లో భక్తులు పాల్గొనవచ్చు.

**శ్రీరామనవమి ముత్యాల సమర్పణ:** శ్రీరామనవమి సీతారాముల కల్యాణానికి రూ. 10 వేలు కట్టి భక్తులు ముత్యాల తలంబ్రాలు సమర్పించవచ్చు. శ్రీరామనవమి రోజున కల్యాణ సెక్టారులో ఇద్దరికి టికెట్లను ఇస్తారు. కల్యాణ వస్త్రాలు, ప్రసా దాలు, 108 ముత్యాలతో కూడిన తలంబ్రాలు అందిస్తారు.

**నిత్య పూల అలంకరణ సేవ:** సోమవారం నుంచి శనివారం వరకు ఏదైనా ఒక రోజు స్వామివారికి, ఉపాలయాలకు అవసరమైన పూలదండలు అలంకరణ చేసే ఈ సేవకు టికెట్ ధర రూ. 5 వేలు. ఈ సేవ చేయించుకున్న భక్తులకు కందువ, జాకెట్ పీసు, రెండు లడ్డూలు, అంతరాలయ అర్చన, అన్నప్రసాదం కల్పిస్తారు.

**తులాభారం:** ప్రతిరోజు ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట, మధ్యాహ్నం 3 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు భక్తులు వారికి ఇష్టమైనది. వారి బరువుకు అనుగుణం గా స్వామికి సమర్పించుకోవచ్చు. టికెట్ ధర రూ.100. రానున్న రోజుల్లో దాతల సహకారంతో మరిన్ని సేవలు అందుబాటులో తెచ్చే విధంగా ప్రణాళికల రూపొందించామని ఆలయ ఈవో ఎల్. రమాదేవి అన్నారు.

# నూజివీడు సీడ్స్ వాడడం వల్ల అధిక లాభాలు








**ఇల్లందు, నవంబర్ 24, ప్రజాజ్యోతి:**

నూజివీడు సీడ్స్ వాడడం వల్ల అధిక లాభాలు రావడం జరుగుతుందని ఏరియా మేనేజర్ బాలరెడ్డి తెలిపారు. ఆదివారం మండలంలోని రాజీవ్ నగర్ తండాలో నూజివీడు సీడ్స్ వారి సరికొత్త వరి వంగడం శ్రీ అన్నపూర్ణ ఎన్పి 7373 అనే సన్న రకం వరి వంగడంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. స్థానిక రైతు ఈసం కృష్ణయ్య ఈ సన్నరకం వరి వంగడాలను అతని పొలంలో నాటు వేయగా చుట్టుపక్కల గ్రామాల రైతులు వచ్చి పొలంను సందర్శించారు. ఈ సందర్భంగా ఏరియా మేనేజర్ బాలరెడ్డి మాట్లాడుతూ మార్కెట్ లో రోజు రోజుకు కొత్త రకం వరి వంగడాలు వస్తున్నాయని, కొందరు రైతులు వాటిని కొనుగోలు చేసి పంట చేతికి వచ్చే సమయంలో దిగుబడి రాక ఇబ్బందులు పడుతున్నారన్నారు. స్థానిక రైతు నూజివీడు సీడ్స్ శ్రీ అన్నపూర్ణ ఎన్పి 7373 అనే సన్నరకం వరి విత్తనాలు కొనుగోలు చేసి వారి పొలంలో నాటు వేయడం జరిగిందని, గతంలో వేసిన వరి కన్న ఈసారి వేసిన శ్రీ అన్నపూర్ణ సన్నరకం వరి అధిక దిగుబడి వస్తోందని రైతు ఆనందం వ్యక్తం చేశాడని తెలిపారు. ఈ సన్నరకం వరి తో తక్కువ ఖర్చు అధిక దిగుబడి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సేల్స్ ఆఫీసర్ రసూల్, రైతులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే ఊకే అబ్బయ్య మృతి



**ఇల్లెందు, నవంబర్ 24, ప్రజాజ్యోతి:** ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే ఊకే అబ్బయ్య (70) అనారోగ్యంతో హైదరాబాదులోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారుజామున మృతి చెందారు. ఊకే అబ్బయ్య తొలుత హనుమంతుల పాడు గ్రామపంచాయతీ సర్పంచ్ గా తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారు. 1975లో సింగరేణి కార్మికుడిగా కోల్ ఫిల్లింగ్ లో పని చేశారు. 1983లో సింగరేణి ఉద్యోగానికి రాజీనామా చేసి 1983లో సిపిఐ నుంచి బూర్గంపాడు ఎమ్మెల్యేగా గెలుపొందారు. అదేవిధంగా 1994లో సీపిఐ, 2009 లో తెలుగుదేశం నుంచి ఇల్లెందు ఎమ్మెల్యేగా గెలిచారు. 1999, 2019లో ఇండిపెండెంట్ గా, 2014 ప్రస్తుత బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. మాజీ ఎమ్మెల్యే ఊకే అబ్బయ్య మృతికి ఎమ్మెల్యే కోరం కనకయ్య, పలు రాజకీయ పార్టీల నేతలు సంతాపం తెలియజేస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

# జిల్లాస్థాయి నవోదయ మోడల్ పరీక్షకు అనూహ్య స్పందన



**బూర్గంపాడు నవంబర్ 24 (ప్రజా జ్యోతి ):**

బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక బ్రిలియంట్ నవోదయ కోచింగ్ సెంటర్ ఆధ్వర్యంలో ఆదివారం భద్రాచలంలో నిర్వహించిన నవోదయ మోడల్ పరీక్షకు అనూహ్య స్పందన లభించింది. భద్రాద్రి జిల్లాలోని మణుగూరు చర్ల పాల్వంచ, భద్రాచలం ప్రాంతాల నుండి వివిధ పాఠశాలల్లో ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థులు దాదాపు 60 మందికి పైగా పరీక్షకు హాజరై తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ సందర్భంగా నవోదయ కోచింగ్ చైర్మన్ డా:బిఎన్ఆర్ మాట్లాడుతూ ఈ పరీక్షలో ఫస్ట్ సెకండ్ ర్యాంకులను సాధించిన వారికి కోచింగ్ ఉచితం గా ఇవ్వనున్నట్లు తెలియజేసారు. మారుమూల ఏజెన్సీ ప్రాంతాలలో చదువుకునే విద్యార్థులకు పరీక్ష పై అవగాహన కల్పించి వారిలో ప్రతిభను ప్రోత్సహించేందుకు ఈ నవోదయ మోడల్ పరీక్షను నిర్వహించామన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని కోరారు. ఈ మోడల్ పరీక్ష ఫలితాలను ఈ నెల 28న గురువారం తెలియజేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నవోదయ కోచింగ్ చైర్మన్ డా:బిఎన్ఆర్ ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రియాంక గాంధీ గెలుపు పట్ల సంబురాలు



**ఇల్లందు, నవంబర్ 24, ప్రజాజ్యోతి:**

కేరళ రాష్ట్రంలోని వయానాడ్ పార్లమెంట్ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో ప్రియాంక గాంధీ 4,08036 ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించడం పట్ల ఆదివారం ఇల్లందు పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సంబురాలు నిర్వహించారు. పట్టణ అధ్యక్షుడు దొడ్డ డానియల్ పార్టీ శ్రేణులకు స్వీట్స్ తినిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన సోదరుడు రాహుల్ గాంధీ కంటే ప్రియాంక గాంధీ ఎక్కువ మెజారిటీ సాధించడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి పెద్ద దిక్కుగా పార్టీని బలోపేతం చేసి 2028లో సంవత్సరంలో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలో తీసుకురావడం కోసం కీలక పాత్ర పోషించడం జరుగుతుందన్నారు. రాహుల్ గాంధీని ప్రధాన మంత్రి చేసేందుకు ప్రియాంక గాంధీ కృషి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. వారి అడుగుజాడల్లో కాంగ్రెస్ శ్రేణులు కలిసికట్టుగా పనిచేసి కాంగ్రెస్ గెలుపు కోసం నిరంతరం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మడుగు సాంబమూర్తి, భోళ్ల సూర్యం, సుదర్శన్ కోరి, హరికృష్ణ, సైదామియా, కమల్ కోరి, శంకర్, రామగిరి పరమేష్, గాలిపల్లి స్వరూప, చెంచమ్మ, మడుగు వెంకటలక్ష్మి ,బాదావత్ సరోజ, అనిత, కమలమ్మ, సునీత తదితరులు పాల్గొన్నారు.

# దేవస్థానం వేద పండితులు గుదిమెళ్లకు భద్రభారతి పురస్కారం

**భద్రాచలం టౌన్, నవంబర్ 24(ప్రజాజ్యోతి )**

భద్రాచలం లోని శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానం అధర్వ వేద పండితులు గుదిమెళ్ల మురళీకృష్ణమాచార్యులు భద్రభా రతి పురస్కారానికి ఎంపికయ్యారు. ఆదివారం భద్రాచలంలో జరిగిన మధుర కవయిత్రి అభినవమొల్ల డా.చక్రవర్తుల లక్ష్మీనర్సమ్మ సంస్కృతి సభను పురస్కరిం చుకొని పురస్కార గ్రహీత గుదిమెళ్ల మురళీకృష్ణమా చార్యులకు పురస్కారాన్ని అందజేశారు. అలాగే వాల్మీకి శ్రీరామాయణ బాలకాండను సృజనము, బాల కాండము ద్విపద కావ్యాన్ని కరుణశ్రీ జంధ్యాల పాపయ్యశాస్త్రి ద్వితీయ కుమారులు జంధ్యా ల వెంకటరమణ ఆవిష్కరించారు. డా.చక్రవర్తుల లక్ష్మీనర్సమ్మ సంస్కృతి సేవా ట్రస్టులోగోను భద్రాద్రి దేవస్థానం విశ్రాంత ప్రధాన అర్చకులు ఆగమరత్న పొడి చేటి రామచంద్రాచార్యులు ఆవిష్కరించారు. ఈ సభకు ప్రముఖ కవి పండితులు న ల్లాన్ చక్రవర్తుల శ్రీరామ చక్రవర్తి అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా దేవస్థానం స్థానాచార్యులు కేఈ స్థలశాయి, గౌరవ అతిథులుగా సాహిత్యాభిమాని తాళ్లూరి పంచాక్షరయ్య పాల్గొననున్నారు.

## భక్తులతో కిటకిటలాడిన భద్రాద్రి రామాలయం



**భద్రాచలం టౌన్, నవంబర్ 24 (ప్రజాజ్యోతి )**

భద్రాద్రి శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. ఇవాళ సెలవు దినం కావడంతో తెలంగాణ నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు భారీగా ఆలయానికి చేరుకున్నారు. తొలుత పవిత్ర గోదావరి నదిలో స్నానాలు ఆచరించి, అనంతరం భద్రాద్రి రామయ్యను దర్శించుకుని తీర్థప్రసాదాలను స్వీకరించారు. భక్తులకు అసౌకర్యం లేకుండా అధికారులు ఏర్పాట్లు చేశారు. భద్రాచలంలో జరిగే నిత్య కళ్యాణం లో కూడా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని తిలకించారు.

**మైసూర్‌లో ఘనంగా స్వామివారి కళ్యాణం...** కర్ణాటక రాష్ట్రంలో మైసూర్ లో శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో అర్చకులు సీతారాముల కళ్యాణం నిర్వహించారు. వైభవపేతంగా జరిగిన ఈ సీతారాముల కల్యాణానికి మైసూర్ నుంచి కాకుండా ఇతర ప్రాంతాల నుంచి కూడా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సీతారాముల కల్యాణాన్ని తిలకించారు. అర్చకులు భద్రాద్రి రామయ్య గొప్పతనాన్ని, రాముడి పరిపాలన విధానాన్ని భక్తులకి వివరించి ఆనందింప చేశారు. కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులందరికీ అర్చకులు స్వామివారి శేష వస్త్రములు ప్రసాదములు అందించారు.

## ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి



**ఇల్లందు / నవంబర్ 24, ప్రజాజ్యోతి:**

పోలీస్ అధికారులు, సిబ్బంది తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని ఇల్లందు డిఎస్పీ ఎన్. చంద్రభాను సూచించారు. ఆదివారం స్థానిక ఐత ఫంక్షన్ హాల్ లో ప్రజా వైద్యశాల సహకారంతో ఇల్లందు సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో పోలీస్ అధికారులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులకు మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు ఇల్లందు సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో ఇల్లందు పట్టణంలోని అయిత ఫంక్షన్ హాలులో సబ్ డివిజన్లో పనిచేసే పోలీసు అధికారులు , సిబ్బందికి మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈసిజీ, గైనకాలజీ, బీపి, షుగర్, దంత సమస్యలు, కళ్ళ పరీక్షలు, ఆర్థోపెడిక్, యురాలాజీ, ఫిజియోథెరపి, గుండె సంభంధిత పరీక్షలు, రక్త పరీక్షలు చేసే విధంగా నిపుణులైన వైద్యులు చేత ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. పోలీస్ శాఖలో విధుల్లో చేరే సమయంలో కఠినమైన శిక్షణ, పూర్తి శారీరక సామర్థ్యం, ఆరోగ్యంగా శిక్షణా కేంద్రాల నుండి ప్రజలకు సేవలు అందించడానికి బయటకు రావడం జరుగుతుందన్నారు. ఆ తర్వాత విధులలో చేరినప్పటి నుండి నిత్యం శాంతి భద్రతల పరిరక్షణతో పాటు, ప్రజలకు సేవలందిస్తూ పోలీసులు విశ్రాంతి లేని జీవితాన్ని గడపాల్సి వస్తుందన్నారు. చాలా సందర్భాల్లో నిద్రాహారాలు మాని విధులు నిర్వర్తించాల్సి వస్తుందని, అందుమూలంగా పోలీసు అధికారులు, సిబ్బంది ఆరోగ్యాలపై తీవ్ర ప్రభావం పడుతుందని తెలిపారు. పోలీసులు అప్పుడప్పుడు కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిస్థితి సరిగా లేనప్పుడు కూడా తప్పనిసరిగా విధులు నిర్వర్తించాల్సి వస్తుందన్నారు. అదేవిధంగా నిత్యం ప్రజలకు వైద్య సేవలందిస్తూ తాము అడగానే పోలీస్ కుటుంబాలకు కూడా వైద్య చికిత్సలు చేయడానికి విచ్చేసిన వైద్య బృందానికి కూడా ఎస్పీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపినట్లు పేర్కొన్నారు. వైద్య వృత్తి కూడా చాలా బాధ్యతాయుతమైన వృత్తి అని ప్రశంసించారు. అనంతరం ఈ వైద్య శిబిరంలో పాల్గొన్న వైద్యులందరినీ శాలువాలు, మెమొంటోలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు, టేకులపల్లి, గుండాల సిఐలు బత్తుల సత్యనారాయణ, తాటిపాముల సురేష్, రవీందర్, ఎస్సైలు రతీష్, రాజమౌళి, శ్రీకాంత్, నాగుల్ మీరా, సూర్య, వైద్యులు హర్షవర్ధన్, రవి తేజస్వి, సాయి చరిష్మ, రామ్ నివాస్, అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పదోన్నతి పొందిన అధికారులను సన్మానించిన జియం





**ఇల్లందు, నవంబర్ 24, ప్రజాజ్యోతి:**

సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలోని వర్క్ షాప్, సిహెచ్పి లలో యస్ఇ (ఇ అండ్ యం )గా పనిచేస్తున్న నాగరాజు నాయక్, క్రిస్టఫర్ లను ఆదివారం ఏరియా జియం జాన్ ఆనంద్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ వీరు డిప్యూటీ జనరల్ మేనేజర్లుగా పదోన్నతి పొందారని, వారు విధులలో క్రమశిక్షణ, తోటి అధికారులు, ఉద్యోగులతో కలిసిమెలిసి ఉత్పత్తికి కృషి చేసి అందరి మన్ననలు పొందారన్నారు. అదే విధమైన పనితీరు కనబరిచి సంస్థలో మరిన్నో పదోన్నతులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ నరసింహ రాజు, డిజియం (సర్వే) బాలాజీ నాయుడు, ప్రాజెక్ట్ ఆఫీసర్ గోవిందరావు, ఎన్విరాన్మెంట్ అధికారి ధనుంజయ రెడ్డి, పర్చేజ్ అధికారి దిలీప్ కుమార్, అధికారులు చిన్నయ్య, అంజిరెడ్డి, మహేష్, సుధాకర్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కేవోసీ బొగ్గు లారీలను ఆపిన గ్రామస్తులు



**టేకులపల్లి / నవంబర్ 24, ప్రజాజ్యోతి:**

ఇండ్లలోకి దుమ్ము, ధూళి విపరీతంగా వస్తుందని కోయగూడెం ఉపరితల గనికి వెళ్ళే లారీలను, టిప్పర్లను రేగులతండా, దాస్ తండా గ్రామస్తులు అడ్డుకున్నారు. ఆదివారం టేకులపల్లి మండలం దాస్ తండా గ్రామ పంచాయితీ పరిధిలో రేగులతండా నుంచి దాస్ తండా గ్రామాల మధ్య రోడ్డు విస్తీర్ణ పనులలో భాగంగా ఆసంపూర్ణంగా ఉన్న పనుల గురించి గ్రామస్తుల ఆధ్వర్యంలో అనేకసార్లు ధర్నాలు, లారీలను అడ్డగించిన విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే వచ్చి చెప్పినప్పటికీ ఈ నెల 19వ తేదీన ఒక రోజు మాత్రమే పనులు చేసి , తరువాత పనులు చేయకపోవడంతో మళ్లీ ఇండ్లలోకి దుమ్ము, ధూళి విపరీతంగా వస్తుంది అని ఆదివారం సాయంత్రం లారీలను అడ్డుకున్నారు. అధికారులు వచ్చి చెప్పినా అడ్డు తప్పుకోని గ్రామస్తులు చివరికి వాటర్ ట్యాంక్ వచ్చాక విరమించారు. ఆనంతరం వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే వచ్చి చెప్పినా ఒక రోజు మాత్రమే పనులు నిర్వహించి మళ్లీ ఆపారు అని అన్నారు. వెంటనే పనులు పూర్తి చేయాలని కోరారు.

## వృద్ధుల పూరి ఇల్లు దగ్ధం

**టేకులపల్లి, నవంబర్ 24, ప్రజాజ్యోతి:**



మారు మూల గిరిజన గ్రామంలో వ్యవసాయం చేస్తున్న వృద్ధుల పూరి ఇల్లు దగ్ధం ఆయిన సంఘటన గంగారం గ్రామంలో చోటు చేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం టేకులపల్లి మండలం గంగారం గ్రామానికి చెందిన జోగ ముత్తయ్య, సూరమ్మ అనే వృద్ధదంపతులు ముగ్గురు కొడుకుల పెళ్ళిళ్ళు చేసి వేరే పూరి ఇంటిలో ఉంటున్నారు. వారు చింతోని చెలక గ్రామ పంచాయితీ సర్వాయిబోడు గ్రామంలో పోడు భూమి ఆరు ఎకరాలలో మొక్క జొన్న సాగు చేస్తున్నారు. శనివారం ఉదయం ఇంటికి తాళం వేసి చేను వద్దకు వెళ్ళారు ఆరోజు అక్కడే ఉన్నారు. ఆదివారం ఉదయం 3.30 గంటల సమయంలో పూరి ఇంటిలో మంటలు రావడంతో చుట్టు పక్కల వారు చూసి మంటలను ఆర్పివేసి వారికి సమాచారం అందించడంతో ఇంటికి వచ్చి చూసేసరికి వారి ఇంట్లో 21 వేల రూపాయలు నగదు, రెండు బస్తాల బియ్యం, దుస్తులు ఇంటిలో సామాన్లు కాలిపోయ్యాయి అని తెలిపారు.

## గుండెపోటుతో వ్యక్తి మృతి

**ఆళ్ళపల్లి. నవంబర్ 24 ప్రజాజ్యోతి**



మండల పరిధి మర్కోడు గ్రామానికి చెందిన తాళ్ళపల్లి వెంకటనారాయణ (65( శనివారం అర్ధరాత్రి గుండెపోటు రావడంతో అకాల మృతి చెందాడు. ఆళ్ళపల్లి మండలం మహిళా లోగా విధులు నిర్వహించి, తధానంతరం లక్షి దుర్గ గ్రామ సంఘంలలో VOA విధులు నిర్వహిస్తూ, ఉత్సాహంగా పాల్గొనేవారు తన అనుభవాలను, నిరుపేదలకు పంచుతూ, వారిని ఎడ్యుకేట్ చేస్తూ మహిళా సంఘాలను అధికంగా బలోపేతం చేసేందుకు ఎంతో కృషి చేశారు. ఆయనను కోల్పోవడం మర్కోడు క్లస్టర్ కు పెద్ద లోటుగా భావిస్తున్నాను. వెంకటనారాయణ మృతికి సర్ఫ్ సిబ్బంది ఏపిఎం రామ్ కుమార్ మరియు సిబ్బంది సంతాపం వ్యక్తం చేసి నివాళులర్పించారు.

## నేడు ఐటీడీఏలో గిరిజన దర్బార్

**భద్రాచలం, నవంబర్ 24 (ప్రజాజ్యోతి ):**



భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలో సోమవారం గిరిజన దర్బార్ నిర్వహిస్తున్నట్లు భద్రాచలం టీడీఏ పీవో రాహుల్ ఆదివారం తెలిపారు. ఈ గిరిజన దర్బార్ 10.30 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరంలో జరుగుతుందని, అన్నిశాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని తెలిపారు. గిరిజనులు వారి సమస్యలకు సంబంధించి అంశాలపై –లిఖితపూర్వకంగా ఫిర్యాదులు అందజేయాలని తెలిపారు.

## మంత్రి పొంగులేటి ని కలిసిన మాజీ సర్పంచ్ జగదీష్

**పాల్వంచ (రూరల్ ), నవంబర్ 24, (ప్రజా జ్యోతి ):**



పాండురంగాపురం పంచాయతీ లోని పలు సమస్యల మీద, పోడు పట్టాలు రాని రైతుల గురించి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నీ ఖమ్మం లో తన ఇంట్లో కలవడం జరిగింది, ఈ కార్యక్రమం లో పాండురంగాపురం తండా మాజీ సర్పంచ్ అజ్మీరా జగదీశ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జానకి రెడ్డి గారు బాలు నాయక్ గారు భావ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలి కులస్తులు అన్ని రంగాలలో ఎదగాలి

### పద్మశాలి వనమహోత్సవంలో ఆడెపు రమాకాంత్, వై సాంబశివరావు

**కొత్తగూడెం కలెక్టరేట్ నవంబర్ 24(ప్రజా జ్యోతి)**

కార్తీక మాసం చివరి ఆదివారం కావడంతో పటంలోనికమ్మ సేవాసంఘం, పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో వేరువేరుగా కార్తీక వన మహోత్సవ కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు, స్థానిక ఆడమ్స్ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన పద్మశాలి కుల సంఘం ఆధ్వర్యంలో సంఘ అధ్యక్షులు ఆడెపు రమాకాంత్,దోమలకిషోర్,దోమలప్రవీణ్, ఎర్రగుంట సాంబశివలు మాట్లాడుతూ ఉత్తర తరాల నుండి వస్తున్న ఈ ఆచారాలను కాపాడకోవడం అందరి బాధ్యత అని అన్నారు, ఇలాంటి సామాజిక కార్యక్రమాలు, వనభోజనం మహోత్సవం కార్యక్రమాలు నిర్వహించుకోవడం వలన కుల బంధువు లలో ఐక్యత ఏర్పడుతుందన్నారు, ప్రస్తుత సమాజంలో ఉన్నవృత్తిపరమైనఒత్తిడిలను తరిమికొడుతుందన్నారు, పద్మశాలీలు అన్నిరంగాలలో ముందుండాలని, ప్రతి సంవత్సరం పద్మశాలి వన భోజన మహోత్సవ కార్యక్రమాన్ని ఒక పండగల నిర్మించుకోవడం శుభ పరిణామం అన్నారు,పద్మశాలి కులస్తులు ఎలాంటి సమస్యలు ఉన్నప్పటికీ ఆర్థికంగా ఉన్నవారు తనను సంప్రదిస్తే ఎలాంటి సహాయ సహకారాలు అందించేందుకు తాను ఎప్పుడూ ముందు ఉంటానని సాంబశివరావు కులస్తులకు హామీ ఇచ్చారు, అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆటపాటలు నిర్వహించారు, అదేవిధంగా లక్కీ డీప్ లో గెలుపొందిన మహిళలకు వివిధ రకాల బహుమతులను కమిటీ సభ్యులు అందజేశారు, అదేవిధంగా సంఘ కార్యక్రమాలకు ఆర్థికంగా సహకరించిన దాతలకు ఈ నెలలో ఇంజనీరింగ్ అసోసియేషన్లో జరిగిన ఎన్నికలలో విజయం సాధించిన ఎంప్లాయిస్ ని కార్యక్రమంలో సేవ చేసిన కమిటీ సభ్యులను ఘనంగా సన్మానించారు.




ఈ కార్యక్రమంలో గుండు రవికుమార్, దానం నరసింహారావు, గుగ్గిళ్ళ రామ్మూర్తి, మానుపూరి ప్రభాకర్ రావు, గుండు శ్యామ్, తాటి శంకర్, కొండి కిరణ్, భోగి వెంకటేశ్వర్లు, చెన్నూరి నరసింహారావు, కంటి రాము, ఆడెపు నాగరాజు, మహిళా కమిటీ సభ్యులు మన పూరి పద్మజ, ఆడెపు మాధవి, దోమల సుజాత , ఆడెపు భువనేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# డేటా ఎంట్రీ ప్రక్రియను వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

**కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్24 (ప్రజాజ్యోతి ):**

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాలను డేటా ఎంట్రీలో ఎలాంటి పొరపాట్లు లేకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులను ఆదేశించారు. ఆదివారం సమగ్ర ఇంటింటి సర్వే డేటా ఎంట్రీ పై స్థానిక అదనపు కలెక్టర్ విద్యాచందన, సిపిఒ సంజీవరావు, డిసిఒ చంద్రమౌళి, విద్యాశాఖాధికారి వెంకటేశ్వరచారి, వివిధశాఖల అధికారులతో నిర్వహించిన జాం వీడియో కాన్ఫరెన్స్ లో ల్గొని మాట్లాడారు. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే వివరాలను ఈనెల 29వ తేదీ లోపు ఆన్లైన్లో నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. తహశీల్దార్లు అందరూ సోమవారంలోపు ఇంకా పూర్తికాని గృహాల సర్వేలను తప్పనిసరిగా పూర్తి చేయాలని ఆదేశించారు. పూర్తి చేసిన సర్వే వివరాలను డేటా ఎంట్రీ చేసేందుకుగాను, ఒక్కో డేటా ఎంట్రీకి ప్రభుత్వం రూ. 7ల చొప్పున చెల్లించాలని నిర్ణయించిదని, డేటాఎంట్రీ ప్రక్రియను ఈ 5 పనిదినాల్లో పూర్తి చేసేవిధంగా ప్రణాళికలను సిద్ధం చేయాలని, రెండవషిఫ్లో డేటా ఎంట్రీ ప్రక్రియ ఉదయం 9గం. నుండి సాయంత్రం 5గం. వరకూ, 2వ షిష్టు సాయంత్రం 5గం. నుండి రాత్రి 12 గం. వరకు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అందుకు అవసరమైన కంప్యూటర్లను అందుబాటులో ఉంచాలని, అవసరమైన చోట కంప్యూటర్లను అద్దెకు తెచ్చి అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. డేటా ఎంట్రీ కోసం తహశీల్దార్లు తమ మండలాల్లో, లేదా పక్కమండలాల్లోని కళాశాలలు, ప్రవేట్ పాఠశాలల ల్యాంబులను ఉపయోగించుకోవచ్చన్నారు. డేటా ఎంట్రీలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తిన వెంటనే పై అధికారులకు తెలియచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాలకు చెందిన ఎంపిడిఒలు, ఎంపిఒలు, ఎంసిలు, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారంలో మున్నూరు కాపు కులస్థులు ఐక్యంగా వుండాలి

### డిసిఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు

**పాల్వంచ, నవంబర్ 24, (ప్రజా జ్యోతి ):**

కొత్తగూడెం నియోజకవర్గం లక్ష్మీదేవిపల్లి మామిడితోటలో ఆదివారం మున్నూరు కాపుల కార్తీకమాస వనభోజనాలు కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కొత్వాల మాట్లాడుతూ మున్నూరు కాపు కులస్థులు పార్టీలకతీతంగా, ఐక్యంగా మనుగడ సాగించాలన్నారు, ఏ సమస్య వచ్చినా సమిష్టిగా పరిష్కరించుకోవాలన్నారు. తానెప్పుడూ మున్నూరు కాపు కులస్తులకు అందుబాటులో వుంటానని కొత్వాల తెలిపారు, ఈ కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన మున్నూరు కాపు నాయకులు, మున్నూరు కాపు కులస్థులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పథకాలను ప్రజల్లో ప్రచారం చేయాలి

### రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల

**పాల్వంచ, నవంబర్ 24, (ప్రజా జ్యోతి ):**

కాంగ్రెస్ ప్రభుత్వం గత ఒక సంవత్సరం పాలనలో చేపట్టిన ప్రభుత్వ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లో ప్రచారం చేయాలనీ డిసిఎంఎస్ చైర్మన్, రాష్ట్రమార్కెఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు, ప్రజాపాలన విజయోత్సవ కళాయాత్ర ద్వారా ప్రభుత్వ పథకాలను ప్రచారం చేపట్టడానికి కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా ఆదివారం పాల్వంచ మండలం పరిధిలోని జగన్నాధపురం లో తెలంగాణా సాంస్కృతిక సారధి కళాకారుల వాహన ప్రచారాన్ని కొత్వాల ప్రారంభించారు, ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అన్నీ వర్గాల ప్రజలకు, రైతులకు, మహిళలకు అనేక సంక్షేమ పథకాలు చేపట్టడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు, కళాకారులు ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కొత్వాల కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, మాజీ జడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, నందా నాయక్, కాంగ్రెస్ నాయకులు కోండం పుల్లయ్య, చాడపల్లి వెంకటనారాయణ, బానోత్ బాలాజీ నాయక్, గంధం నర్సింహారావు, సాంస్కృతిక సారధి కళాకారుల టీం లీడర్ కాంపల్లి బాబు, అలవాల కృపానందం, గోవిందా గురవయ్య, షేక్ ముస్తా, మిట్టపల్లి నరేందర్, స్నేహ, కౌసర్, తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన ప్రతి ఎలక్ట్రీషియన్ కు ఇల్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలి



**చంద్రుగొండ, నవంబర్ 24(ప్రజా జ్యోతి ):**

అర్హులైన ప్రైవేట్ ఎలక్ట్రిషన్ లకు ఇల్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని చంద్రుగొండ మండల ప్రైవేట్ ఎలక్ట్రీషియన్ యూనియన్ అధ్యక్షుడు షేక్ ఆసిఫ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం చంద్రుగొండలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 50 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరి కీ ఫించన్ అందజేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన ప్రతి ఒక్క ప్రైవేట్ ఎలక్ట్రీషియన్ కుటుంబానికి 10 లక్షల రూపాయల ఇన్సూరెన్స్ వర్తింపజేయాలన్నారు. బ్యాంకుల ద్వారా బేషరతుగా రుణాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ ఎం వీరేంద్ర, జాయింట్ సెక్రెటరీ షేక్ హైమత్, ట్రెజరర్ షేక్ నజీర్ ,గౌరవ సలహాదారులు వెంకటాచారి, రమేష్ ,కోర్ కమిటీ మెంబర్ షేక్ పాషా, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# తెలంగాణకు కేంద్రం మొండి చేయి



**చంద్రుగొండ ,నవంబర్ 24(ప్రజా జ్యోతి ):**

కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి మొండిచేయి చూపిందని రాష్ట్రానికి వరగ పెట్టింది ఏమీ లేదని తెలంగాణ జన సమితి రాష్ట్రప్రధాన కార్యదర్శి ఉమ్మడి ఖమ్మం జిల్లాల ఇన్చార్జి గోపగాని శంకర్రావు విమర్శించారు. ఆదివారం ఆయన తెలంగాణ జన సమితి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చంద్రుగొండలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరల అధికారం చేపట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 10నెలలు కాకముందే చేస్తున్న అభివృద్ధిని చూసి నిరాధారణ ఆరోపణలు చేయటం సరికాదన్నారు. రాష్ట్రంలో కేంద్ర మంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి తెలంగాణ కోసం ఎటువంటి అభివృద్ధి పనులు చేయకుండా అదేపనిగా విమర్శలు చేయడం తగదన్నారు. తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలను నెరవేర్చేందుకు తెలంగాణ రాష్ట్రసమితి ప్రొఫెసర్ కోదండరాం సారధ్యంలో పనిచేస్తున్నామని తెలిపారు. తెలంగాణ ఉద్యమ నాయకులతో కలిసి తెలంగాణ జన సమితిని బలోపేతం చేసేందుకు గ్రామాల వారీగా కార్యాచరణ ప్రారంభించామన్నారు. దానిలో భాగంగా సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. తెలంగాణ జన సమితి మండల కోఆర్డినేటర్గా పఠాన్ ఈసూబు ఖాన్, జహీదాలను ఎన్నుకొని సభ్యత్వ నమోదు పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు షేక్ నబీ సాహెబ్, జిల్లా కోఆర్డినేటర్ బి దేవదానం తదితరులు పాల్గొన్నారు.

# ఏరియా వర్క్ షాప్ లో భద్రతపై అవగాహన



**ఇల్లందు, నవంబర్ 24, ప్రజాజ్యోతి:** సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా లోని వర్క్ షాప్ లో ఆదివారం భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా జియం జాన్ ఆనంద్ మాట్లాడుతూ ఇల్లందు ఏరియా లోని వర్క్ షాప్ నందు పనిచేస్తున్న ఉద్యోగులు భద్రతపరమైన అన్ని అంశాలను పాటిస్తూ ఎలాంటి ప్రమాదాలు లేకుండా రక్షణ సూత్రాలను పాటిస్తూ పనిచేస్తున్నారని కొనియాడారు. ప్రతి ఉద్యోగి సేఫ్టీ ఆపరేటింగ్, కోడ్ అఫ్ ప్రాక్టీసు, లాగ్ అవుట్ ట్యాగ్ అవుట్ సిస్టం పాటిస్తూ ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా విధులు నిర్వహిస్తున్నందున వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో వర్క్ షాప్ ఇన్చార్జి నాగరాజు నాయక్, ఏరియా ఇంజనీర్ నరసింహ రాజు, ఏరియా వర్క్ షాప్ ఇంజనీర్లు పవన్ కుమార్, వీర నాయక్, ,గుర్తింపు సంఘ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి సారయ్య, ప్రాతినిధ్య సంఘ ఉపాధ్యక్షుడు జె. వెంకటేశ్వర్లు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## యూనివర్సిటీ టీంకు సెలెక్ట్ అయిన బాక్సర్ హరిప్రియ



**పాల్వంచ, నవంబర్ 24, (ప్రజాజ్యోతి ):** ప్రభుత్వ డిగ్రీ కళాశాల,పాల్వంచ లో బీఎస్సీ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని పొట్లపువ్వు హరిప్రియ వరంగల్ లోని జవహర్ లాల్ నెహ్రూ ఇండోర్ స్టేడియంలోనిబాక్సింగ్ హాల్ లో జరిగిన కాకతీయ విశ్వవిద్యాలయం ఇంటర్ కాలేజియేట్ బాక్సింగ్ టోర్నమెంట్ ఫైనల్స్ లో అద్భుత విజయం సాధించి బంగారు పతకమును సాధించియూనివర్సిటీబాక్సింగ్ టీమ్ కు ఎన్నిక కావడంతో పాటు ఆల్ ఇండియా మహిళల బాక్సింగ్ టోర్నమెంట్ కు ఎంపిక కావడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి పద్మ , కళాశాల స్పోర్ట్స్ ఇంచార్జ్ ఫిజికల్ డైరెక్టర్ పొట్లపువ్వు శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలియజేశారు.కళాశాల అధ్యాపక బృందం మాట్లాడుతూ ఆల్ ఇండియా బాక్సింగ్ టోర్నమెంట్ లో కూడా విజయం సాధించి కళాశాలకు పేరు ప్రఖ్యాతులను తీసుకుని రావాలని వారు కోరారు,ఈ కార్యక్రమంలో కళాశాల స్టాఫ్ డాక్టర్ అనికా వెంకటేశ్వర్లు,డాక్టర్ టి అరుణకుమారి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జె మాధవి,బి రమేష్,కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ వి కామేశ్వరరావు,టి విజయ ప్రసాద్,డాక్టర్ బి కొండలరావు, పారెల్లి శ్రీనివాస్,కోటగిరి రాంబాబు,డాక్టర్ యస్ స్వరూప రాణి,డాక్టర్ ఎన్ శ్రీదేవి,సి లీలా సౌమ్య ,ఎస్ విమల,కె. దీపిక,ఎ హారిక,ఈ భాను ప్రవీణ్, ఈ శ్రీను,షెహనాజ్ ఖాన్, ఎస్.కె.తబస్సుమ్,బి రమేష్,జి ధర్మారావు,వి యేసు రత్నం,ఎస్ కె పర్వీన్ భేగం,వి కావ్య,కె మాధవి మరియు నాన్ టీచింగ్ స్టాఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఈత పోటీలకు జిల్లా జట్టు ఎంపిక



**కొత్తగూడెం నవంబర్ 24 ప్రజా జ్యోతి**

డిసెంబర్ 7,8 తేదీలలో భూపాలపల్లి లో జరిగే రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీలకు జిల్లా జట్టును ఎంపిక చేసినట్లు ఉమ్మడి జిల్లాల ఆక్వాటిక్ & స్విమ్మింగ్ అసోసియేషన్ సెక్రటరీ హనుమంత రాజు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. భూపాలపల్లి లోని సింగరేణి స్విమ్మింగ్ పూల్ లో జరగనున్న ఈ పోటీలకు కొత్తగూడెం సి ఈ ఆర్ క్లబ్ స్విమ్మింగ్ పూల్ లో ఆదివారం ఎంపికలు నిర్వహించారు. ఉమ్మడి జిల్లాల నుండి వివిధ విభాగాల్లో క్రీడాకారులు ఎంపికయ్యారు. గ్రూప్ వన్ నుండి కే. పవన్, బి.రామ్ సందేశ్, కే.సాయి శ్రీ వాత్సవ్, గ్రూప్ 2 నుండి ఎస్.చత్రపతి నాథ్, కే.కేశవ, ఐ. భగవత్, డి ఆశిష్ విస్లాన్, గ్రూప్ 3 నుండి సి.హెచ్ మోక్ష చంద్రశేఖర రావు, జి. మాన్విక్, ఆర్. జస్వంత్ సాయి సాత్విక్, గ్రూప్ 4 హసన్ చౌదరి కెవిన్ విల్సన్,శ్రీకాంత్,బాలికలు నుండి గ్రూప్ 3 ఎస్. గాయత్రి, సిహెచ్. రక్షిత, గ్రూప్ 5 అమన ప్రియ, ఏకస్వీలు ఎంపికైనట్లు హనుమంత రాజు తెలిపారు. రాష్ట్రస్థాయి ఈత పోటీలకు ఎంపికైన క్రీడాకారులను అసోసియేషన్ సభ్యులు లక్ష్మీనారాయణ, పోస్నెట్, నరహరి, కోచ్ లు శామ్యూల్, రాంబాబు సంధ్య,సామంత్ లు అభినందించారు.

## కూడలి లో గుంట...పడలేదా ఏ అధికారి కంట

**భద్రాచలం టౌన్, నవంబర్ 24 ( ప్రజా జ్యోతి )**

భద్రాచలం ప్రధాన కూడలి అయిన అంబేద్కర్ సెంటర్ నందు కూనవరం రోడ్డునుంచి భద్రాచలం బస్టాండ్ వెళ్ళే మలుపు వద్దలోతైన గుంట ఏర్పడింది.. ఈ రోడ్డు జాతీయ రహదారి. ఈ జాతీయ రహదారిపై ప్రతి రోజు అనేక అధికార యంత్రాంగం వాహనాలు వెళ్తూనే ఉంటాయి.అయిన ఆ గుంట ఎవరి కంట పడలేదా. భారీ వాహనాలు, ఇసుక లారి వెళ్లడం వల్ల రోజు రోజు కి ఆ గుంట పెద్దగా అవుతూనే ఉంది.అదే ప్రధాన కూడలిలో అనునిత్యం తిరిగే స్థానిక ఎమ్మెల్యే , ఐటీడీఏ పీవో , ఆర్టీఓ అధికారులు ప్రజా ప్రతినిధులు అది చూసి కూడా దానికి సంబంధిత అధికారులకు ఎందుకు చెప్పడం లేదు అది అని ప్రజలు వాపోతున్నారు.భద్రాచలం ప్రజలు రోడ్డు ప్రమాదాలను నివారించడానికి హెల్మెట్ లేకపోయినా జరిమానా విధిస్తారు, మరి రోడ్డు ఇలా ఉంటే ప్రమాదాలు జరుగుతాయి అని, రహదారి ఇలా ఉంటే అధికారులకు ఎంత జరిమానా వేస్తారు అని స్థానికులు చర్చిస్తున్నారు

# ప్రతి ఒక్కరిలో దయాగుణం ఉండాలి

### – కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు




**పాల్వంచ, నవంబర్ 24 (ప్రజాజ్యోతి ):** ఏ కులం వారైనా కష్టాల్లో ఉన్నప్పుడు వారిని ఆదుకునే దయాగుణం ప్రతి ఒక్కరిలో ఉండాలని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ఆదివారం పట్టణంలోని అయ్యప్ప లారీ ఓనర్స్ అసోసియేషన్ హాల్ సమీపంలో నిర్వహించిన కమ్మ సేవాసంఘ వనభోజన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రతి మనిషిలోనూ రక్తం ఉంటుం దని ఆ రక్తం ఏ దేశం వాడికైనా పనికి వస్తుందని అలాంటప్పుడు మానవుల్లో కుల, మత, ప్రాంతీయ భేదాలు అవసరంలేదని పే ర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ సంఘ భవిష్యత్తు కోసం అడు గులు వేసినప్పుడే ఆయా సంఘాలు బలోపేతం అవుతాయని ఆయన పేర్కొన్నారు. పాల్వంచలో కమ్మ సేవా సంఘం భవిష్యత్తు ప్రణాళికతో సుమారు రెండు ఎకరాల స్థలాన్ని సేకరించడం అభినందనీయమన్నారు. భవననిర్మాణానికి తనవంతు సాయం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పారుపల్లి రమేష్, మున్సిపల్ కమిషనర్ కొడారు సుజాత తదితరులు పాల్గొన్నారు.

# చురుగ్గా తెలంగాణ జన సమితి సభ్యత్వ నమోదు

### టీజేఎస్ ఉమ్మడి జిల్లా సభ్యత్వ నమోదు ఇంచార్జి గోపగాని శంకర్ రావు



**ములకలపల్లి, నవంబర్ 24, ప్రజాజ్యోతి:** తెలంగాణ జన సమితి టి జె ఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చురుగ్గా నిర్వహిస్తున్నట్టు సభ్యత్వ నమోదు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్చార్జ్ గోపగాని శంకర్ రావు తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ నెలాఖరులోగా సభ్యత్వం నమోదు పూర్తి చేసి డిసెంబర్ 5లోగా మండల అధ్యక్ష, కార్యదర్శులతో నూతన కమిటీని ఏర్పాటు చేస్తామని అన్నారు. డిసెంబర్ పదో తేదీలోగా పాల్వంచ లో జిల్లా పార్టీ ప్లీనరీని నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. వలస ఆదివాసీలకు ఎస్టీ కుల ధ్రువపత్రాలు ఇవ్వాలని, మూడు తరాలుగా జీవిస్తున్న గిరిజనేతురులకు పోడు భూములపై హక్కులు కల్పించాలి అనే ఎజెండాతో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా, నియోజకవర్గ కోఆర్డినేటర్లు బరగడ దేవదానం, షేక్ నబి సాహెబ్ , సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి రాముడు కి ఘనంగా నిత్య కల్యాణం





**భద్రాచలం టౌన్, నవంబర్ 24 ( ప్రజా జ్యోతి )**

భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామివారి దేవస్థానంలో స్వామివారికి ఆదివారం నిత్య కళ్యాణం ఘనంగా జరిపించారు . ముందుగా ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాత సేవ నిర్వహించారు. అనంతరం ఆరాధన, సేవాకాలం, అభిషేకం, నిత్యబలిహరణం, తదితర నిత్యపూజా కార్యక్రమాలు యథావిధిగా జరిపారు. అనంతరం మండపంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై రామయ్య నిత్యకల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి దేవస్థానం యొక్క అనుబంధ ఆలయమైన అన్నపూర్ణ సమేత శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి వారి ఆలయంలో ఆదివారం రోజు కార్తీక మాసం సందర్భంగా ఏర్పాటు చేస్తున్నటువంటి సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా సాయంత్రం బ్రహ్మశ్రీ సన్యాసి శర్మ గారిచే కార్తీక పురాణం ప్రవచనం తదుపరి లలితా సహస్రనామ పారాయణం, భద్రాచల వాస్తవ్యులు శ్రీమతి అల్లం రమాదేవి చే భక్తి సంగీత కార్యక్రమం తదనంతరం అభినవ కూచిపూడి నాట్య నిలయం వారిచే నృత్య ప్రదర్శన నిర్వహించారు, ఈనాటి ప్రదర్శనలో కుమారి కోడూరు రుషిత నాట్య ప్రదర్శన భక్తులను మరింతగా ఆకట్టుకుంది.

# అధ్యక్ష కార్యదర్శులుగా కురిశెట్టి, కట్టా

### మున్నూరు కాపు మండల కమిటీ ఎన్నిక



**అశ్వారావు పేట, నవంబర్ 24, ప్రజాజ్యోతి:** మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షులుగా కురి సెట్టి నాగబాబు నాయుడు ప్రధాన కార్యదర్శిగా కట్టా శ్రీనివాసరావు కోశాధికారిగా ఆకుల శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం నిర్వహించిన మున్నూరు కాపు వన సమారాధన కార్యక్రమంలో బోజనాల అనంతరం నిర్వహించిన సమావేశంలో ఈ మేరకు సంఘం పెద్దల ఏకాభిప్రాయంతో నూతనంగా మండల, యువజన ,పట్టణ, కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మండలంలోని పలువురు మున్నూరు కాపు సంఘం నాయకులు పాల్గొన్నారు.